జనకము, దీనికై వ్రతముసల్పుటమానుదె? ధర్మ మొక్కటే జనక, నిరంతరంబు మనుజప్రకరంబుల బ్రోచు, చూడుమా.

### ధర్మాంగదుడు-పాట

కడసారిదే రావే
సదయాత్మ నిన్నే నా యెద నమ్మినాడ
ప్రేమమునారసి జీవనమింకే
చీకాకులలో పడనీకుండక
పాపపు జన్మవ్యాధు లికేలా
బాపుము కరుణనునాధా -క.

### విష్ణువు

ఈరీతిన్ వ్రతదీక్షబూనఁటరుదా! ఈ కేడులోకాల మీ చారిత్రంబు మహాద్భుతంబు, మిముబోల్ సద్ధర్మపారీణు లిం కేరీ? మీవలనన్ ప్రశస్తిగనె నాయేకాదశీ సద్వ్రతం బౌరా! నిర్మలకీర్తులై మనుడు మీ రాచంద్ర తారార్కమున్.

### మంగళం

సలలితమతీ వరద సాధుజనవరభరణా
ఇలలోన మీకరుణ కలుగుటను నాజగము
కలకాల మీరీతి కామితార్థముగూర్చి -స.
సుజనులనుపాలించి కుజనాళి తూలించి
లోకాళులనుబ్రోచు పరిపాలనాభరణ -స.

మోహిని రుక్మాంగద 1937

| కవి | మ్యూజిక్ డైరెక్టర్ |
|---|---|
| తాపీ ధర్మారావు బి. ఏ., | భీమవరపు నరశింహారావు |

| ఫొటోగ్రాఫర్ | ఆడియోగ్రాఫర్ |
|---|---|
| బొమన్ దిన్షా ఇరాణి | బొమన్ బి. సరోష్ |

| అసిస్టెంట్ ఫొటోగ్రాఫర్స్ | అసిస్టెంట్ ఆడియోగ్రాఫర్స్ |
|---|---|
| ముత్తుస్వామి | మేరబాన్ ఇరాణి |
| రామలింగం | చిత్రపు సుబ్బారావు |
| | బాలన్ అండ్ గాడి |

దర్శకుడు

## చిత్రపు నరసింహారావు

సహాయ దర్శకులు

చిత్రపు నారాయణమూర్తి

చిత్రపు చలపతిరావు ఈమని సూర్యనారాయణమూర్తి

ఆర్కెస్ట్రా

| | | |
|---|---|---|
| లక్ష్మీనారాయణ | వైదయ్య | కామేశ్వరశర్మ |
| వెంకటేశ్వర్లు | సీతారామయ్య | శ్రీధరమూర్తి |
| శ్రీరామమూర్తి | ముత్తుపిళ్లె | |

# పాత్రలు

| | | |
|---|---|---|
| రుక్మాంగద | ... | వేమూరు గగ్గయ్య |
| నారద | ... | టి. రామకృష్ణ శాస్త్రి |
| ధర్మాంగద | ... | తాడి సూర్యనారాయణ |
| చిదంబరం | ... | వేమూరి వరబ్రహ్మశాస్త్రి |
| రామశాస్త్రి | ... | చిత్రపు చలపతిరావు |
| ఇంద్ర | ... | యడవల్లి నాగేశ్వరరావు |
| విష్ణు | ... | సుసర్ల రామచంద్రరావు |
| అగ్ని | ... | పులిపాటి వెంకటేశ్వర్లు |
| యమ | ... | కాయల సుబ్రహ్మణ్యం |
| వరుణ | ... | ఘంటసాల శేషాచలం |
| గణపతిశాస్త్రి | ... | కంచి నరసింహారావు |
| శంభులింగం | ... | కృత్తివెంటి సుబ్బారావు |
| హరిదాసు | ... | కుంపట్ల సబ్బారావు |
| మంత్రి | ... | దిట్టకవి రామచంద్రరావు |
| విశ్వానుడు | ... | వై. గోవిందశింగ్ |
| మోహిని | ... | మిస్. రామతిలకం |
| సంధ్యావళి | ... | ,, కృష్ణవేణి |
| శశిరేఖ | ... | ,, దుర్గాకుమారి |
| బంగారమ్మ | ... | ,, సరస్వతి |
| పాపమ్మ | ... | ,, పుష్ప |
| హేమ | ... | ,, ప్రేమావతి |
| హారిణి | ... | ,, రత్నం |
| శచి | ... | ,, హేమలత |

# మోహినీరుక్మాంగద

## కథాసంగ్రహము

యమధర్మరాజు పాపులకు శిక్షల విధించుపట్ల విరామములేక విసువు జెందుచుండెను. స్వర్గాధినాధుడైన ఇంద్రుడు, ఇంద్రపదవికై తపమొనర్చు రాక్షసులెవరులేకను, స్వర్గమున కరుగుదెంచు పుణ్యాత్ముల సంఖ్య యత్యల్పమగుటను, యెట్టిబాధయు లేక సుఖముగనుండెను.

ఇట్టితరి త్రిలోకసంచారియు, కలహప్రియుడునగు నారదమునీంద్రుడు యమధర్మరాజును, ఇంద్రుని దర్శించుట తటస్థించెను. యముడు తనభారముతీర్చు నుపాయంబేమైనలేదాయని నారదునివేడెను. ఇంద్రుడు, నారదముని కంఠమున ధరించియున్న పుష్పదామముయొక్క మధురామోదమున కాశ్చర్యమొందుచు, దేవిప్రేరణచే అట్టిపుష్పము లెచ్చటదొరకునని నారదుని ప్రశ్నించెను. నారదు డవి శతామోదపుష్పములనియు, భూలోకమున రుక్మాంగదుని యుద్యానవనమున పెరుగుచున్నవనియు, అట్టివి మరియెందును లేవనియు చెప్పి వెడలిపోయెను. అంత నింద్రుడు తనదేవికోర్కను దీర్ప ప్రతిదినమును రుక్మాంగదుని ఉద్యానవనమునకుబోయి శతామోద పుష్పములను కొనిరా, హారిణీహేమలను నిర్వుర దేవకాంతలను నియోగించెను.

ప్రతినిత్యము శతామోదములు పోవుచుండుటచే రుక్మాంగదుడు పుష్ప సంరక్షణార్థము చాలమంది సేవకులను కాపుంచెను. తుదకు హారిణీహేమలు పట్టుబడిరి. మానవులు తమతనువులను తాకుటచే ఆకాంతల ఆకాశగమనశక్తి నశించెను. అంత వారు రాజసన్నిధానమునకు గొని

తేబడిరి. ఆసమయమునకు నారదుడుగూడ నచటనేయుండుట తటస్థించెను. నారదుని మూలమున హరిణీహేమల వృత్తాంతము నెరిగినవాడై, రుక్మాంగదుడు వారిని క్షమాపణవేడెను. వారు తమ కాకాశగమనశక్తి నశించుట రాజునకు తెల్పుకొనిరి. అంత రుక్మాంగదుడు జాలిగొని, నారదుని తగిన యుపాయము తెలుప వేడెను. యెవరైన ఏకాదశీవ్రతఫలము వీరికి ధారపోసిన,మరల నీకన్నియల కాకాశగమనశక్తి గల్గునని నారదుడు నుడివెను. అట్టి వ్రతము మే మెన్నడు యెరుగమే యని రాజుపలుక, వ్రతము నెరుగకపోయినను ఏకాదశినాడు, నిద్రాహారములు విసర్జించినవారెవ్వరైన నుండిన చాలునని నారదుడనెను. ఆ వెనుకటిదినమే యేకాదశి యగుటచే యానాడు నిద్రాహారములు లేనివారెవ్వరైననుండిన కొనిరావలెనని రుక్మాంగదుడు తనభటుల కాజ్ఞాపించెను.

ఆయూరనే యొక బ్రాహ్మణస్త్రీ తన తోడికోడలితో జగడమాడి భర్తయెంత బతిమాలినను వినక క్రిందటి దినమంతయు నిద్రాహారములు మానియుండెను. ఆ కాంత రాజభటులచే రాజసన్నిధానమునకు కొనిరాబడెను. రాజామెను గౌరవించి, ఒక అగ్రహారమును బహుమానమిచ్చియామెచే దేవకన్యకలకు ఏకాదశీవ్రత ఫలమును ధారపోయించెను. అంత దివిజకాంతలానందమున రుక్మాంగదుని కొనియాడుచు అంతరిక్షమార్గమున తమలోకమునకు వెడలిపోయిరి.

వ్రత మాహాత్మ్యమును గుర్తించిన రుక్మాంగద మహారాజు నారదునివలన యేకాదశీవ్రత నియమమును తెలిసికొని తనరాష్ట్రమున ప్రతిజీవియు నీ యేకాదశీవ్రతమును కడు నియతితో పాలింపవలయునని గట్టి కట్టడి గావించెను. మహారాజునాజ్ఞ ప్రజలెల్లరు శిరసావహించి ఏకాదశీ దినముల స్నానములు, దైవదర్శనములు, నిరాహారములు, హరికథలు, జంగం కథలు, వీధినాటకాలు, పురాణములు మున్నగు వినోదములతో జాగరములు



చేసి ద్వాదశి పారణలు గావించుచుండిరి. అదిమొదలు స్వర్గలోకమున కసంఖ్యాకులగు పుణ్యాత్ము లరుదెంచుచుండిరి. ఇక నరకలోకమున యమధర్మరాజునకు పనిలేకపోవుటచే కాలము గడుపుటయే కష్టముగానుండెను.

క్షణక్షణాభివృద్ధినొందుచున్న పుణ్యాత్ములనందరి నాదరింప తరముగాక, ఇంద్రుడు, దిక్పాలురు శ్రీ మహావిష్ణు సన్నిధానమునకేగి భూలోకమున నాచరింపబడెడు యేకాదశీవ్రతమును నిలువరింప నతిదీనముగ ప్రార్థించిరి. ఆర్తత్రాణపరాయణుండగు శ్రీమన్నారాయణుండు మోహిని యను కాంతను సృష్టించి రుక్మాంగదుని పరీక్షింప పంపించెను. మోహిని భూలోకమున కరుదెంచి వేటతమకముననున్న రుక్మాంగదుని కంటబడెను. రుక్మాంగదుడు మోహావేశమున యా మోహిని యానతి జవదాటనని తన కుమారునిపై నానబెట్టి యొప్పించి యాకాంతను గాంధర్వమున వివాహమాడెను.

ఏకాదశీ పర్వదిన మరుదెంచెను. మోహిని మహారాజును ఆసవమును త్రావమని కోరెను. ఏకాదశీ వ్రతనిరతుండగు మహారాజు మోహినిని వ్రతభంగ మొనర్పవలదని బ్రతిమాలెను. ప్రార్థించెను. కాని, లాభము లేకపోయెను. ఆసవము నానుట, కుమారుని వధించుట, యీ రెంటిలో నేదియైన యొక్కటి జరుగక తప్పదని కఠినముగా పల్కెను.

సవతి తల్లికిని, తన జనకునకును జరుగుచున్న సంభాషణనంతయు వినుచున్న ధర్మాంగదుడు తండ్రింజేరి వ్రతనిష్ఠను నిలుపుకొనుడని ప్రార్థించెను.

పతివ్రతాశిరోమణియగు సంధ్యావళి విచారసాగరమున మునింగి యుండియు, పుత్రశోకము తన్నావరింపనున్నదను భీతియుండియు, ఇంచుకైన చలింపక, నాధుని ప్రతిజ్ఞ నిలుపుకొన వేడెను.

ఇప్పట్టున యెవ్వరేమి చేయగలరు? ఒకవైపు ప్రతిజ్ఞ; మరియొకవైపు భగవంతునియెడ నపరాధము. రుక్మాంగదుడు, తుదకు, వంశవర్ధనుడగు తనపుత్రుని ప్రాణములే మోహినికి బలిగా నీయ నిశ్చయించుకొనెను గాని, వ్రతభంగమున కొడంబడకపోయెను. కుమారు దండిచ్చుచుండిన కత్తిని కంపితహస్తమున రుక్మాంగదుడు గైకొనెను.

నిశ్చల హృదయముతో ధర్మాంగద కుమారుడు, భగవంతునిగూర్చి తన కడసారి ప్రార్థన గావించుకొనుచుండెను. ప్రక్కననున్న వారి హృదయావేదన వారికన్నులనుండి జారు యశ్రుధారా ప్రవాహవేగమే తెలుపుచుండెను. ఇక మోహినికికూడ మనస్కొగలేదు. ముద్దులమూటగట్టు బిడ్డను చంపుకొనవలదని రాజునకు బోధించినది, బ్రతిమాలినది. వ్రతదీక్షాపరుడగు రుక్మాంగదుడాపెపల్కులను లక్ష్యపెట్టలేదు. పాపము! మోహిని యింకేమిచేయగలదు. ఎవరుమాత్ర మేమిచేయగలరు! అక్కటా! ఎగయుచున్నది తళతళలాడు రుక్మాంగదుని చేతిఖడ్గము. కనులు మిరుమిట్లు గొల్పుచున్నవి. హృదయాందోళన యెక్కుడగుచున్నది. పరమపురుషా! బాలుడు, సుగుణఖని, ముద్దులమూటగట్టు ఆ ధర్మాంగద కుమారుని కంఠ ముత్తరింపబడునా?......

పైద?

ఏమో! తెరపైజూచిన తెలియును.

# మోహినీరుక్మాంగద

## ప్రార్థనపాట

పావన నామక పాలితలోకా
భవ్యాకార పాపవిదూర
భావాతీత భయహర _పా.
అతిలోకేంద్రా యతిచిత్ సంగా
ఉతి సుతాధికదర్పవిభంగా
అతులిత విమతవిషూదన హే
వేదబోధితా వేదాంగా -పా.
సరసిజలోచన సత్కవిలోలా
సాధుజనావన దీనపాలనా
సురవినుతా పరమరతా
నరవరదా నిగమదా -పా.

## నారదుడు_పాట

ఏహి ముదం దేహి శ్రీకృష్ణా శ్రీకృష్ణా _ఏ.
మాంపాహి గోపాలబాల కృష్ణా -ఏ.
నందగోపా నందన శ్రీకృష్ణా
యదునందన భక్తచందన కృష్ణా
తావక దర్శనమీవా కృష్ణా
దీనరక్షా - జయశ్రీ.

యముడు

గురుతర విక్రమ స్ఫురణ కోటుల సంఖ్య మహోగ్రకింకరుల్
కరకర పాపకర్ములను కట్టి ప్రచండత బాధపెట్టి ని
ష్ఠురకరవాల శూల పరశు క్షురికాదుల కాలు సేతులున్
శిరములు వక్షముల్ నురుముచేసిన తీరదు కాలమింతయున్.

నారదుడు-పాట

అజసేవితా-సుజనావనా
త్రిజగన్నుతా-విజయీభవ -అ.

నారదుడు-పాట

పావనము సంతోషజీవనము నీసేవ
అమృతంబె నీనామ మర్థించి పేర్కొన్న -పా.

నారదుడు

ఎందరో శాస్త్రశోధన మహీజరహస్యము బట్టజూచి రిం
కెందరో అంటుగట్టిరి, మరెందరో మొక్కల బెంచబూని రే
మందు మహేంద్ర! సర్వమును వ్యర్థమెయయ్యెనుగాని వానికీ
యందము నీసుగంధమును నబ్బెనె యెందు రవంతయేనియున్ !

నారదుడు-పాట

పరిభూత దైత్యేంద్ర-సురనాథా-సంరక్ష
కరుణించు నారాయణా -ప.

హేమ-పాట

ఈకుసుమానూన మహిమ ఎంతదివ్యమే
నందనవన మందున లేదందు రిట్టిసూనరాజ
మింద్రురాణి యాసజేసె నిది వినినామె.



సంధ్యావళి - పాట

భక్తపాలనా హే-పావనాభిరామ
శక్తిస్వరూపా-ముక్తిధామ కామ
నిన్ను నామానుసైన-వినుతింప లేరటన్న
తరమె అభవ మాకు, కాన నీవె మామనసు చూడు.

ధర్మాంగదుడు-పాట

కమలనయన కావవే-అమల హృదయ బ్రోవవే
కరుణజూప భరమె-నీకు కాలరూప హే.

వనపాలురు-పాట

పిల్లపేరే ముద్దురా-సుద్దిరా
(1) నీళ్ళకొరకూ తాను-బయటికివచ్చెనా
లోకులచూపులెల్ల-దానిమీదెగదరా-పి.
(2) చుక్కలచీరెను-చక్కగా కట్టుకొని
సొక్కుచు సోలుచు నడి-చించా సోకుసూడరా-పి.
(3) తానొకకంటను-చూచిన ఏమందూ
ధనము సౌఖ్యమును ధన్య జీవనమురా-పి.

మంత్రి

ధరణి సుభిక్షమంట, ధనధాన్యములన్న సమృద్ధియంట, దు
ర్భరమగు జారచోర నికరంబుల బాధలు పూజ్యమంట; ఏ
నరుడు భుజింపకుండును దినంబున? జాగర మేలకల్గురా
తిరి! మునినాథ రాజిటుల ధీవిభవంబున నేలుచుండగాన్.

## సాధువు-తత్వం

ఆరుకొండల మధ్యనున్నది అందమైనా చిన్నది
కోరి దానిని చుట్టబెట్టుక కోడెనా గొకటున్నది
రెండుతలలును మూడుతోకలు వుండుతొమ్మిదినాల్కలు
మొండిపామిది గురుని మంత్రిమె కండకండలుచేయురా.

## నారదుడు

దశమినొకపూట యేకాశి దవిలిరెండు
పూటలును భోజనముమాని పూర్ణభక్తి
జాగరంబుండ రే, హరిస్మరణతోడ
ద్వాదశిని పారణము చేయవలయు రాజ.

## రుక్మాంగదుడు-పాట

ధన్యుడనైతినిదే అహోహో
పావన మీవ్రత భాగ్యము గాంచితి
దురితౌఘంబుల్ దూరముపోవున్
భవపాశములు తృటిలో పెటలున్
జీవనమంతయు భవ్యమయ్యె హా
మోక్షము కరగతమాను నిజమిదే.

## నారదుడు-పాట

సాక్షాన్ మదనకోటి సౌందర్యభావం
వీక్షేకదా దేవదేవం గోపాలమూర్తిం.
ప్రకట మృగమదతిలక రమణీయఫాలం



సకల గుణసంపత్తి సహితమురుఖేలం ॥వీ॥
బృందావనాంతభోగి విశ్వవిహారం
నందనందన మహిళా నందితాకారం ॥వీ॥

## ఇంద్రుడు

అలికులవేణులార, విబుధాలయ మీరలులేకయున్న, మీ
పలుకులు పాటలున్ చెవుల పండువు చేయకయున్న, శూన్యమై
చిలుకలులేని పంజరము, శీతమయూఖుడులేని రాత్రి చెం
గలువలులేని పెంగొలనుగా గనుపట్టునొ లేదొ చూడుడీ,

## వరుణుడు

సచ్చరితుండు భూవిభుని సద్వ్రతదీక్ష నెరుంగలేక యీ
యచ్చరపిండుబంపి వ్రతహాని యొనర్పగ నెంచినార లా
పొచ్చెములేనిభక్తి పరముగ్ధలయందువిరక్తి ఆత్మకున్
నచ్చిన ముక్తి చూచి యతనంబు నిరర్థకమంచు నెంచెదన్.

## అగ్ని

అమహేశ్వరు చెనకి అనంగుడగుచు
నామమాత్రుండె యయ్యె మన్మధుడునాడు
యీ మహీశ్వరుచెనక ఆనామమునకు
గూడ మోసంబు గలిగిన జాడతోచు.

## విష్ణు

దిగధినాధుల సైతము దిగులుకొల్ప
భూవిభుని భక్తిగాంచ సమ్మోదమగును;
కాని అమరేంద్ర ముఖ్యులు కావునుచు
విలపనముజేయ చింతింపవలసివచ్చె॥

మోహినిపాట

మనుజపతియైననాకేమి కనుగొన నొకపరి కాంచిన నిలుచునే
పాటల నాటల భ్రూవిన్యాసాల
మాటల నగవుల మచ్చికగాఁడా -మ.
యీవ్రత నియమంబును బోనాడి
యెపుడును వశునిగ నుంచగలేనా _మ.

శశిరేఖ-పాట

జీవన మన్ననిదే చనదే
నిర్మల నిర్ఝర నీరమె పానం
ఆఫలసంతతి ఆహారంబా -జీ.
దైన్యమదేమో తెలియన్ రాదీ
ప్రకృతివిలాసమె ప్రేమాస్పదమా _జీ.

మోహిని-పాట

ఆహా! వసంత మిది తానెంతయో
హాయినిగూర్చుగదా -ఆహా.
పల్లవ పుష్ప వికాసము లాహా
చల్లనికలకంఠీ
పంచమనాదము లేమనగానౌ
నంతతశోభనమె -ఆహా.

రుక్మాంగద

హాయిరె సోయగంబు గన నాయువుపోసిన చిత్రరూపమో
ప్రాయము నంచయానమును పొల్పడునట్టి మెరుంగుతీగయో



గాయకవిద్య నేరిచి జగన్నుతికెక్కిన రత్నవల్లియో
నాయెదతాపమార్ప భువనంబునకున్ దిగు చంద్రరేఖయో.

మోహిని

ధరణీనాయక నిన్ వరింపుమని తాత్పర్యంబుతో బల్కు, దే
సరణిన్ నమ్మగవచ్చు? పూరుషులు శశ్వత్ స్వీయచింతాపరుల్
కరుణాదూరు లసత్యవర్తనులు వాక్యప్రౌఢి వంచింప నే
ర్పరు, లింకేటికి తర్కముల్; వలదు పేరాసల్ విసర్జింపుమా.

మోహిని

అడిగితి వంతియే, యెరుగవైతివి నాకోరగాని కోర్కె; లె
ప్పుడు ననుపీడగా జనదు. పోజన దే వలదన్న, మాటనె
న్నడు జవదాటరాదు, కఠినంబులు కావె? సరేయటంచు ప
ల్కెడు నత డుండునే? మనగలే నటుకానపు డేమిచేయుదున్.

రుక్మాంగద

మానినీమణి విను మనుమాన ముడిగి
అసమగుణనుతు సుతునిపై నానపెట్టి
శపథ మొనరింతు నీయాజ్ఞసరణి మెలగి
అడుగుదాటక యుండెద ననవరతము.

మోహిని-పాట

అందపు జీవ వ్యక్తులివుండగ
ఆకృతులన్ భ్రమ లేలా మనసా.-అం.

మోహిని

ప్రేమను లోకమంత యొకవింతవిలాసముదాల్చి కన్పడున్
ప్రేమను ఘోరబాధలును మెత్తనయై భరియింపవచ్చు; నా
ప్రేమను సృష్టియెల్ల యొకపెద్ద కుటుంబముబోలె బద్ధమౌ
ప్రేమనుబోలువస్తు విక లేదిది సత్యము ప్రాణనాయకా.

ధర్మాంగద-పాట

అభవా దేవ దయనుగనరాదా
    యీభువనములకు హితమిచ్చేదవే
తగునా నను ద్రోయగ దుఃఖములో
    దానవవంశవినాశ
కరుణజూడవా కావఁ రావా
    కారణకారణరూపా
యీశ శ్రీశ లోకనాథ వేగమె
    యిదెనిను వేడెద -అ.

ధర్మాంగద-పాట

సకలభువనపాల
    అకలంకా జగదాత్మక
నీ రూపంబెన్న లేరు
    నీరజాసనాదులన్న
నిను చాలఁ గొనియాడగ
    వశమెమాకు దేవ

బాలురు

శిష్టుల రక్షణచేయుదు దేవ
    దుష్టసమూహంబేర్చెదు దేవ
సదయతభక్తుల సంతాపంబుల్
    విదళన సేయుదుగా -స.



మోహిని

అతులగతులను బెండోరు లణగి పెనగి
రేయిబవ లజస్రంబును చేయు ప్రణయ
కార్యకల్పంబుచే నల కంతుసేవ
వరలుట యెగాక మనకొండు వ్రతము గలదె.

రుక్మాంగదుడు

అక్కడ నాడు రూపసదృశాత్మకవంచు దలంచి యెంతయో మక్కువజూపి; యింత బహుమానముచేసితి, భృత్యకోటిలో నొక్కడనైతి, సర్వమునునొగ్గితి నీకయి, మోసపోయితిన్ అక్కట; నీవు నొక్క ప్రళయానలకీలవుగాక గోలవే?

రుక్మాంగదుడు

మనములో భయమనునది గనకిటు
లనగనీకు తగునా కటకటా -మ.
నిను నొక అతివగ మనమున దలచితి
మనుజరూపమున మెలగెడు దనుజవు -మ.
అకట నీకెటుల నాడెనునాలుక
వినఁ కలదె కనఁ వశమె జగతిని -మ.
అబలవు అగుటను అటులని బ్రతికితి
ఇటులగానియెడ నిటులే నరుకనె -మ.

ధర్మాంగదుడు

తనువు లనిత్యముల్, విభవదర్పము లెన్న నిమేషమాత్ర జీవనములు, ఆశలెల్ల భవపాశము, లాత్మజచింత మోహసం